# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీ పి సతీష్



జనసముద్రం న్యూస్ కోహెడ
డిసెంబర్ 27:( కోహెడ ప్రసాదరావు)
వార్షిక తనిఖీల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ ను హుస్నాబాద్ఏసిపి వి. సతీష్ శుక్రవారం సందర్శించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

గ్రామాలనుతరచుగావీపిఓలుసందర్శించాలని,నిజాయితీ గా విధులు నిర్వహించడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు

ప్రజలధనమానప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు.

పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను ఏసీపి సతీష్ పరిశీలించారు.

పోలీస్ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

రిసెప్షన్ వర్టికల్లో పిటిషన్ మేనేజ్మెంట్ను డాటా ఎలా ఎంట్రీచేస్తున్నారోఅడిగితెలుసుకునిఆన్లైన్లో పరిశీలించారు.

ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్, మాట్లాడుతూ, అంకితభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు, నమోదవుతున్న కేసుల గురించి మరియు కేసుల పనితీరును పరిశీలించారు. దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్/ బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచుగా కేడీలు డీసీలు సస్పెక్ట్ లను పై నిఘా ఉంచాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకొని నిఘా ఉంచాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డ్స్ ను ఫైల్స్ ను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్ట ప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని తెలిపారు. కేటాయించిన విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు వార్డులను గ్రామాలను తప్పకుండా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణం కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాంలో విధులు నిర్వహించాలని తెలిపారు. రైతు బజార్ ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

కేడీలు/ డిసీలు/ సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.

ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకిర్యాల కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు

## –పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతి పట్ల మన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆర్థికవేత్తగా,ఆర్థికమంత్రిగా,ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదు.ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్.ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనది.దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు.దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయింది.వారి కుటుంబానికి నా అశ్రు నివాళి.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,సీనియర్ నాయకులు ఇటికాల శంకరయ్య,చెరుకు కుమార్ గౌడ్,ఆరే ఇస్తారు,ఆరే ఎల్లయ్య,మెరుగు జంగయ్య,వట్టిపల్లి కుమార్,ఇటికాల నవీన్,పాల భాస్కర్ గాయపాక,చెరుకు గణేష్,చింతల సురేందర్,నాశబోయిన ప్రసాద్,మారబోయిన భాస్కర్,ఆకుల శ్రీశైలం,జంగా సతీష్,టంగుటూరి గణేష్ మరియు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 27
దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన విద్వత్తును ప్రదర్శించారని కొనియాడారు.

పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం అని కేసీఆర్ అన్నారు.

తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో రాష్ట్ర సాధనకోసం ఎత్తుగడలో భాగంగా నాటి టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పార్టీ కుదుర్చుకున్న పొత్తు నేపథ్యంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా



వారి క్యాబినెట్ సహచరుడిగా పనిచేసిన గతాన్ని, డాక్టర్ మన్మోహన్ సింగ్ తో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు.

మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు.

తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తుచేసుకున్నారు. ప్రధానిగా తెలంగాణ ఏర్పాటు సందర్భంగా వారందించిన మద్దతును, చేసిన కృషిని తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని కేసీఆర్ అన్నారు.

మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని కేసీఆర్ అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు...

# పట్టభద్రుల,నిరుద్యోగుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తా...

## -పోటీ చేయనున్న పిడిశెట్టి రాజు

జనసముద్రం న్యూస్ కోహెడ
డిసెంబర్ 27 :(కోహెడ ప్రసాదరావు
పట్టభద్రుల, నిరుద్యోగ సమాజం కోసం అహర్నిశలు కష్టపడుతానని, పట్టభద్రుల అభ్యున్నతే ధ్యేయంగా 24 గంటలు పనిచేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వాళ్ళ ప్రతినిధి గా శాసన మండలి లో అడుగుపెడితే వారి సమస్యల, హక్కుల పట్ల వారి వానిని ప్రభుత్వానికి మరింత సమర్థవంతంగా ప్రతి ధ్వనించవచ్చునన్న ధృడ సంకల్పంతో మీకు సేవా చేయడానికి ముందుకు వస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను వెనుకుండి నడిపిస్తున్నా మిత్రులు, సహా అధ్యాపకులు, న్యాయవాదులకు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషలకు కృతజ్ఞతలు




తెలిపారు. తన గెలుపు రాబోయే తరంలో సమాజంలో గుణాత్మకమైన మార్పు కోసం పరివర్తన కోసం తపీస్తూ రాజకీయంలోకీ రావాలనుకునే ఒక మార్గనిర్దేశకం గా మారుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తి వంతమైనటువంటి ఆయుధమని దానిని ఉపయోగించి భవిష్యత్ రాజకీయ మార్పునకు సాక్షిగా నిలవాలని అందుకోసం పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యను వ్యాపారమయం చేసి రాజకీయ ఉద్యోగం కోసం పాకులాడే వ్యక్తులు ఒక వైపు ఉండగా అదే విద్య కోసం విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం కోసం తన ఉద్యమ జీవితాన్ని త్యాగం చేసినటువంటి వ్యక్తిని కాబట్టి విజ్ఞులైన పట్టభద్రులు జాగ్రత్తగా అలోచించి ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఒక కొత్త తరం రాజకీయానికి నాంది కావాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి
//డిసెంబర్ 27 హుజురాబాద్)
వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి హెచ్చరించారు. శుక్రవారం ఏసీపీ ఆధ్వర్యంలో హుజురాబాద్ లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరం సమీపిస్తుండడంతో డిసెంబర్ 31 దృష్టిలో పెట్టుకొని ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. మూడు బృందాలుగా ఏర్పడిన పోలీసు సిబ్బంది హుజురాబాద్ ని అష్టదిగ్బంధం చేశారు. జమ్మికుంట రోడ్, హుజురాబాద్ ప్రధాన చౌరస్తా తో పాటు బస్ డిపో క్రాస్ వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు చేశామన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. . హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళ తో పాటు బస్టాండు, పాన్ షాప్ లతో పాటు లాడ్జిల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వద్ద నుంచి వారి వివరాలు సేకరించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా తాగి వాహనాలు నడపకూడదని అన్నారు. అలాగే వాహనాల వెంట తప్పనిసరిగా సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. దీంతోపాటు డిసెంబర్ 31న ఉదయం నుంచి జనవరి ఒకటి ఉదయం వరకు పోలీసుల విస్తృత తనిఖీలు ఉంటాయని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్ల పైన





ఎవరు కేకులు కట్ చేస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. డిసెంబర్ 31 రాత్రి 12 గంటల తర్వాత రోడ్ల పైన మద్యం తాగి విచ్చలవిడిగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 12 డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలతో పాటు సరైన పత్రాలు లేని 30 వివిధ రకాల వాహనాలను సీజ్ చేశారు. అనంతరం హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ నూతన శుభాకాంక్షలు తెలిపారు. వేరువేరుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్సై యూనస్ అమ్మద్ అలీ, సైదాపూర్ ఎస్ఐ సిహెచ్ తిరుపతి, శంకరపట్నం ఎస్సై కె రవికుమార్ తో పాటు పదుల సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు